క్లుప్తంగా

అభివృద్ధి పనులకు ఆమోదం



కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

సాలూరు: మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా.. పరిష్కరిస్తామని కమిషనర్ జయరామ్ తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, ఫ్లోర్‌లీడర్ గొర్లె జగన్ మోహనరావు, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి స్పందన



హెల్త్ ఫైల్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సాలూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సారికలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సువ్వాడ భరత్‌శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందివ్వాలనే ఉద్దేశంతో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి, ప్రజాప్రతినిధులు, నాయకులు గొర్లె రాజారావు, పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



ఎంపికైన వలంటీర్లతో ఏఓ అర్జునరావు

గరుగుబిల్లి: నూతనంగా ఎంపికైన గ్రామ వలంటీర్లు అంకితభావంతో పనిచేసి ప్రజల ఆదరాభిమానాలను పొందాలని ఎంపీడీఓ కార్యాలయ ఏఓ ఎస్.అర్జునరావు అన్నారు. మండలంలో సంతోషపురం, పెద్దూరు, ఉల్లిభద్ర గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ల స్థానాలకు ఎంపికైన అభ్యర్థులకు సోమవారం నియామక పత్రాలు అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని, అర్హులైన వారికి పథకాలు చేరవేయాలని సూచించారు.

అంగన్వాడీ కార్యకర్తకు షోకాజ్

పార్వతీపురం: పార్వతీపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు, 13వ వార్డు, బైపాస్ కాలనీ-2 అంగన్వాడీ కార్యకర్త బి.శ్రీదేవికి నోటీసు జారీచేసినట్లు పీఓ బి.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. అక్టోబర్ 16తేదీ తరువాత ఇవ్వాల్సిన రెండవ విడత 12కోడిగుడ్లను అక్టోబర్ 10న ఇచ్చినందున లబ్ధిదారుని వద్ద కోడిగుడ్లు పాడైపోయినందున ఫిర్యాదు రావడంతో అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం పరిశీలించినట్లు తెలిపారు. కేంద్రంలో పలు లోపాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో భాగంగా 99 గుడ్లు, 400 గ్రాముల పాలు తక్కువగా, 860గ్రాముల బియ్యం, 585 గ్రాముల కందిపప్పు, 608 గ్రాముల నూనె ఎక్కువగా ఉన్నట్లు గుర్తించినట్లు వివరించారు.

కిశోరీ బాలల్లో రక్తహీనతపై దృష్టిసారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ బి.జగన్నాథరావు

పార్వతీపురంటౌన్: కిశోరీ బాలల్లో రక్తహీనతపై దృష్టిసారించాలని డీఎంహెచ్ఓ బి.జగన్నాథరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రోగ్రాం అధికారులు వారి పరిధిలోని ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన కార్యక్రమాలు పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్‌సీహెచ్‌లో మాతాశిశు ఆరోగ్య కార్యక్రమాల నమోదు, గర్భిణులకు మొదటి త్రైమాసికంలో త్వరితగతిన రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ డి.భాస్కరరావు, డీఐఓ టి. జగన్‌మోహన్ రావు, డీఎల్ఏటీఓ శ్యామ్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్ఓ శివకుమార్, నోడల్ అధికారి వినోద్ కుమార్ తదితరులున్నారు.

ఎదురుచూస్తున్న కల..

నెరవేరిన వేళ



సువర్ణముఖి నదిపై బూర్జ రేవులో రాకపోకలు చేస్తున్న ప్రజలు (ఫైల్)

- సువర్ణముఖపై వంతెనకు రూ.9 కోట్లు మంజూరు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

సీతానగరం: సీతానగరం మండలం బూర్జ వద్ద సువర్ణముఖినదిపై వంతెన నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న మండల ప్రజల కల ఎమ్మెల్యే అలజంగి జోగారావు కృషితో సార్థకమైంది. ఈ మేరకు సోమవారం సువర్ణముఖినదిపై బూర్జ-చినంకలాం, గాదెలవలస గ్రామాల మధ్య వంతెన నిర్మాణానికి రూ.9 కోట్ల నిధులు మంజూరుచేస్తూ జగనన్న ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంతో బూర్జ చుట్టుపక్కల 50గ్రామాల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. బూర్జ పంచాయతీలో నదికి అవతల ఉన్న ఆవాలవలస,



నదిలో నాటుబళ్లతో రైతుల రాకపోకలు (ఫైల్)

బూర్జగ్రామానికి చెందిన రైతులు, ఆవాలవలసను ఆనుకుని వ్యవసాయ భూములున్న రైతులు, నిత్యావసర సరుకులు కావాలన్నా, పంచాయతీ పనులకోసం వచ్చేందుకు వేసవిలో అయితే 10 నిమిషాల్లో వచ్చే ఆవాలవలస ప్రజలకు వర్షాకాలంలో నదిలో దిగడానికి వీలుండేది కాదు. ఇన్నేళ్లుగా ఇబ్బందులు వారి కష్టాలు ప్రస్తుతం తొలగనున్నాయి. బూర్జ గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు పలుగ్రామాల ప్రజలు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి బూర్జ-చినంకలాం-గాదెలవలస రేవులో వంతెన నిర్మాణాకి కృషి చేస్తానని ఇచ్చిన హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన తక్షణమే స్పందించి పంచాయతీరాజ్ (ప్రాజెక్ట్స్) ఇంజినీరింగ్, ఆర్అండ్‌బీ అధికారులు నదిపై బూర్జ-గాదెలవలస మధ్య వంతెన నిర్మాణా నికి స్థల పరిశీలనచేసి నివేదిక ఇవ్వాలని కోరారు. దీంతో అధికారులు ప్రతిపాదనలు తయారుచేసిన వెంటనే ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన నెల రోజుల్లోనే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



బూర్జ నీలాటి రేవు

వంతెన నిర్మాణానికి నిధుల మంజూరు



సువర్ణముఖినదిపై పాత బూర్జ నీలాటి రేవు నుంచి చినంకలాం - గాదెలవలస రేవులో వంతెన నిర్మాణానికి రూ.9 కోట్లు నిధులు మంజూరుచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఎమ్మెల్యే అలజంగి జోగారావు ద్వారా వచ్చాయి. నిధులు మంజూరు తదుపరి చర్యలు చేపట్టడానికి సిద్ధం చేయాల్సి ఉంది. - జి శంకరరావు, ఏఈ, పీఆర్ ప్రాజెక్ట్స్, పార్వతీపురం.

సమస్యకు తక్షణ పరిష్కారం

- అర్జీదారు హర్షం

పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీ అందజేసిన వారి సమస్యకు వెంటనే పరిష్కారం లభించింది. దీంతో అర్జీదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. కొమరాడ మండలం దేవునిగుంప గ్రామంలోగల 1.74 ఎకరాల భూమిని 1బి ఆధార్ లింక్ చేయమని కోరుతూ పార్వతీపురం పట్టణంలోని బందం వారి వీధికి చెందిన ఓలేటి గౌరికలెక్టరేట్‌లో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్‌కు అర్జీ అందజేసింది. మూడు నెలలుగా సచివాలయం, మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని, ఆధార్ లింక్ కాకపోవడం వల్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పొందలేక పోతున్నానని అర్జీలో వివరించగా, స్పందించిన కలెక్టర్ వెంటనే రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఆధార్ లింక్ చేయించారు. అనేక రోజులుగా పరిష్కారం కాని సమస్యకు నిముషాల్లో పరిష్కారం లభించడంతో ఓలేటి గౌరి సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు, జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న ఓలేటి గౌరి తదితరులు

క్యాండిల్ ర్యాలీ



క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న సీఐ కృష్ణారావు

పార్వతీపురంటౌన్: పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా సోమవారం సాయంత్రం పార్వతీపురం పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 31వరకు స్మారకోత్సవాలు నిర్వహించనున్నట్లు సీఐ కృష్ణారావు తెలిపారు. ఇందులో భాగంగా పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఐతో పాటు ఎస్సై దినకర్, పోలీసు సిబ్బంది పాల్గొని అమర వీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు.

పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి



పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్ సర్వేశ్వరరావు

పాలకొండ: నగరపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ ఎస్.సర్వేశ్వరరావు కోరారు. పట్టణంలోని పలు వార్డుల్లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సిబ్బంది నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారని, వారికి ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లు, కాలువల్లో వేయకుండా చెత్త కుండీల్లో వేయాలని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన వార్డుల్లో పారిశుద్ధ్య పనులు పూర్తి చేయాలన్నారు.

అధ్యాపక వృత్తి గౌరవప్రదమైనది



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్యాంబాబు

పాలకొండ రూరల్: సమాజంలో ఆధ్యాపక వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు అన్నారు. వృత్తిరీత్యా 25 ఏళ్లు పూర్తిచేసుకున్న ఆయనకు సహాధ్యాపకులు, విద్యార్థులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని అధ్యాపకులు గుర్తుచేసుకున్నారు. వివిధ కళాశాలల్లో పనిచేసిన నాటి అనుభవాలను ప్రిన్సిపాల్ అక్కడివారికి తెలియజేశారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషిచేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.జయమణి, ఐక్యూ కోఆర్డినేటర్ బి.రాజు, శ్రీనివాసరావు, ఎం.శాంతి, రాఘవేంద్రరావు తదితరులున్నారు.

మంత్రిపై దాడి శోచనీయం



మాట్లాడుతున్న కాపుసంఘం నాయకులు

భామిని: రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ కమ్మ నాయకులు దాడి చేయడం శోచనీయమని వైఎస్సార్‌సీపీ కాపుసంఘ నాయకులు అన్నారు. మంత్రిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. బాలేరులో సోమవారం వారు మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి ఖమ్మం మీదుగా ప్రయాణిస్తున్న మంత్రి రాంబాబుపై టీడీపీ కమ్మ నాయకులు దాడులకు పాల్పడటం సరైన చర్యకాదన్నారు. వైఎస్సార్‌సీపీని తట్టుకోలేక వ్యక్తిగత దాడులకు దిగడం సరికాదన్నారు. ఇదే సంస్కృతి కొనసాగితే టీడీపీ నాయకులు బహిరంగంగా తిరగలేరని హెచ్చరించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.శ్రీవేణి, పార్టీ నాయకుడు మేడిబోయిన చలపతి, ఎంపీటీసీ కొత్తకోట చంద్రశేఖర్, కె.ఆంజనేయులు, రొక్కం రామారావు, సర్పంచ్ బిడ్డిక గౌరుంతి, ఎంపీటీసీ పి.ఉషారాణి ఉన్నారు.

బాసంగిలో అన్నసమారాధన

జియ్యమ్మవలస: మండలంలోని బాసంగి గ్రామంలో నందెన్న ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. గ్రామానికి చెందిన సింహాచలం నాయుడు ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

దుమ్మంగి సచివాలయ కన్వీనర్ మృతి

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని దుమ్మంగి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, సచివాలయ కన్వీనర్ తాడంగి రసూలు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందారు. రసూలు మృతి పట్ల ఎంపీపీ కుంబురుక దీనమయ్య, జెడ్పీటీసీ మండంగి రాధిక, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, వైస్ ఎంపీపీలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు సంతాపం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు రసూలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.


సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



కోళ్లకు వచ్చే వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి లక్ష్మణరావు

గుమ్మలక్ష్మీపురం: శీతాకాలంలో పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు వచ్చే వ్యాధుల పట్ల పాడిరైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి పి.లక్ష్మణరావు అన్నారు. మండలంలోని గొరడ గ్రామంలో జట్టు ట్రస్టు (మాతోట జీవ) ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గొర్రెలు, మేకలకు న్యుమోనియా, చర్మ వ్యాధులు రాకాకుండా టీకాలు వేశారు. అలాగే కోళ్లకు కొక్కెర వ్యాధి, పాల్‌పాక్స్ వ్యాధులు రాకుండా మందులు అందజేశారు. శీతాకాలంలో పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్లకు సోకే వ్యాధులపై, సీజనల్‌గా వేయించాల్సిన టీకాలపై పశువైద్యాధికారి లక్ష్మణరావు పాడిరైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జట్టు, మాతోట జీవ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు మురళి, జి.ప్రభోద్, వెటర్నరీ సహాయకులు పి.నవీన్, ధర్మరాజు తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



విత్తనాల ప్యాకెట్లు అందిస్తున్న సేవా సంస్థ కోఆర్డినేటర్ భీష్మ, డాక్టర్ శివాజీ

భామిని: మండలంలోని జక్కరగూడలో స్ఫూర్తి సేవా సదన్ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యం, పర్యావరణం-పరిశుభ్రతపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఎం.భీష్మ, స్థానిక వైద్యుడు లంకా శివాజీ పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. కుటుంబ ఆరోగ్యం కోసం పెరటితోట (కిచెన్ గార్డెన్) పెంపకానికి ఆరు రకాల విత్తనాల పేకెట్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు జప సుమన్, అంగన్‌వాడీ కార్యకర్త సవర గంగమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సాలూరులో పత్తి కొనుగోలు కేంద్రం



రైతురుణ సహాయం మంజూరుకు నివేదిక సమర్పించిన వ్యవసాయ సహాయకులు

సీతానగరం: మండలంలోని రైతులు పండించిన పత్తిపంట కొనుగోలుకు సాలూరులో పత్తి సేకరణ కేంద్రాన్ని మంజూరు చేసినట్లు ఏఓ ఎస్.అవినాష్ తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఆయన వ్యవసాయ సహాయకుల నుద్దేశించి మాట్లాడుతూ మండలంలోని రైతులు ఉత్పత్తి చేసిన పత్తిపంటను సాలూరులో విక్రయించి రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ సహాయకులకు సూచించారు. స్థానిక రైతులు 138 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పండించినట్లు తెలియ జేశారు. ఉత్పత్తి అయిన పత్తికి ప్రభుత్వం క్వింటాకు మద్దతు ధర రూ7.020గా నిర్ధారించిందని చెప్పారు.

కౌలు రైతులకు రుణసహాయం

మండలంలోని కౌలు రైతులందరికీ రుణసహాయాన్ని మంజూరుచేయాలని వ్యవసాయ సహాయకులు కౌలురైతుల వివరాలతో కూడిన నివేదిక సోమవారం బ్యాంక్‌లకు సమర్పించినట్లు ఏఓ అవినాష్ తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో కౌలు రైతులు అందిపుచ్చుకున్న గుర్తింపు కార్డులు, ధ్రువీకరణ పత్రాలు బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌కు అందజేసినట్లు చెప్పారు. దశల వారీగా కౌలు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి రుణసహాయం అందించడానికి బ్యాంక్ అధికారులు సిద్ధం చేస్తామని హామీఇచ్చినట్లు తెలియ జేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పెదభోగిలిలో స్పెషల్ గ్రాంట్స్‌తో అభివృద్ధి



కాలువ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ జె. తేరేజమ్మ, ఈఓ వెంకటరావు

సీతానగరం: మండలంలోని పెదభోగిలి పంచాయతీ ఎస్సీ, బీసీ కాలనీల్లో కాలువలు, సీసీ రోడ్డు నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు లోబడి నిర్వాహకులు చేపట్టాలని పెదభోగిలి సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు కోరారు. పెదభోగిలిలో రూ.20 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు, కాలువల పనులను మేజర్ పంచాయతీ సర్పంచ్ జె.తేరేజమ్మ, ఎంపీటీసీ ఎస్.గౌరిలతో కలిసి ఇంజినీరింగ్ సహాయకులు పార్వతి, సంతోష్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ సహాయకులు మాట్లాడుతూ పెదభోగిలి 1-2 సచివాలయాల పరిధిలోని కాలనీల్లో కాలువలు, సీసీ రోడ్లు లేకపోవడంతో గుర్తించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు అభివృద్ధి పనులు చేయడానికి స్పెషల్‌గ్రాంట్ మంజూరు చేయడంతో ఎస్సీకాలనీలో సీసీ కాలువలు, బీసీ కాలనీలో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయడానికి అవసరమైన ఇంటింటి కుళాయిల పనులు వారం రోజుల్లోగా ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. గ్రామంలో ఒక సచివాలయ భవనం పనులు పూర్తయ్యాయని, రెండవ సచివాలయ భవనం, రైతుభరోసా భవనం పనులు పూర్తి కావచ్చాయని వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ జె.వెంకట రావు, ఈదుబిల్లి రమేష్‌కుమార్, సచివాలయ కన్వీనర్ ఎస్.కిరణ్‌కుమార్, పి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు



జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సాలూరు: జాతీయ స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలకు బొడ్డవలస అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 16,17 తేదీలలో గుంటూరు జిల్లా పేరిచర్లలో జరిగిన నాలుగో రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో పార్వతీపురం మన్యం జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈ జట్టులో కళాశాలకు చెందిన సాగర్, చైతన్య, రుషి, చరణ్, క్రాంతి, వినోద్, శ్రీను విద్యార్థులున్నారని, వీరిలో క్రాంతి, చైతన్యలు త్వరలో తమిళనాడులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. అలాగే నవంబర్ 3 నుంచి 6వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగబోయే జాతీయస్థాయి క్రీడాపోటీల్లో కళాశాలకు చెందిన అనంత్, ప్రతాప్, మధు పాల్గొంటారన్నారు. ఈ మేరకు విద్యార్థులను పీడీ విద్యాసాదర్, పీఈటీ నాయుడు, అధ్యాపక బృందం అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



కిల్లక అభిషేక్‌ను అభినందిస్తున్న పిన్సిపాల్ లక్ష్మణరావు, తదితరులు

కొమరాడ: మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాల(బాలురు) విద్యార్థి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డి.లక్ష్మణరావు సోమవారం తెలిపారు. ఈ నెల 27న కొత్తవలసలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో అండర్-14 విభాగంలో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కిల్లక అభిషేక్ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ప్రిన్సిపాల్‌తో పాటు పీడీ పి.హరికృష్ణ, పాఠశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



ప్రభుత్వం ఉచితంగా అందించిన కళ్లద్దాలను చూపిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పాలకొండ రూరల్: విద్యాతోపాటు విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందని చిన్న మంగళాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జామి రవి అన్నారు. డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులకు ఆప్తాలమిస్ట్ పి.కృష్ణారావు నేతృత్వంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కళ్లద్దాలు అవసరమైన వారికి ఉచితంగా అందించారు. కంటి సంబంధిత సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సహోపాధ్యాయులు టి.ఉమామహేశ్వరరావు, ఆర్.గౌరీశంకరరావు, అనీల్‌కుమార్, వి.భాస్కరరావు, జి.సూర్యం తదితరులున్నారు.